తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

సోమవారం 14 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8

Follow :




## భద్రాచలంలో వీధి కుక్కల

# బెడద



- గుంపులుగా సంచరిస్తున్న కుక్కలతో ప్రజల్లో భయాందోళన
- చిన్నారులు, మహిళలు, వృద్ధులే లక్ష్యంగా మారుతున్నారన్న ఆందోళన

**భద్రాచలం సెప్టెంబరు 13 (జనంసాక్షి)**

భద్రాచలం పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులతోపాటు పలు కాలనీలు, నివాస ప్రాంతాలు, మార్కెట్ ప్రాంతాలు, పాఠశాలల పరిసరాల్లో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తుండటం ప్రజలను కలవరపెడుతోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో కుక్కల గుంపులు రోడ్లపై స్వైర విహారం చేస్తుండటంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లే చిన్నారులు వీధి కుక్కలను చూసి బెంబేలెత్తిపోతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఉదయం ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లే సమయంలో, సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చే సమయంలో చిన్నారులు ఒంటరిగా రోడ్లపై నడవాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల కుక్కలు ఒక్కసారిగా చిన్నారుల వెంట పరుగెత్తడం, మొరగడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొంటున్నారు. దీంతో పిల్లలు భయంతో పరుగులు తీయడం, రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మహిళలు, వృద్ధులు కూడా వీధి కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. ఉదయం నడకకు వెళ్లేవారు, ఆలయాలకు వెళ్లేవారు, నిత్యావసరాల కోసం బయటకు వచ్చే మహిళలు కుక్కల గుంపులను చూసి భయపడాల్సి వస్తోందన్నారు. వృద్ధులు ఒక్కసారిగా కుక్కలు వెంటపడితే పరుగెత్తలేని పరిస్థితిలో ఉంటారని, దీంతో కిందపడి గాయాలపాలయ్యే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. రాత్రి సమయాల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోందని, అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లేవారు సైతం కుక్కల గుంపుల కారణంగా భయాందోళన చెందుతున్నారని చెబుతున్నారు. పట్టణంలోని పలు ప్రధాన రహదారులపై కుక్కలు గుంపులుగా చేరి ఒకదానితో ఒకటి ఘర్షణ పడుతున్న సందర్భాలు తరచూ కనిపిస్తున్నాయని స్థానికులు తెలిపారు. ఈ సమయంలో రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కుక్కలు పరస్పరం కరుచుకుంటూ, ఒక్కసారిగా వాహనాల వైపు పరుగెత్తడం వల్ల ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉందన్నారు. కొన్ని సందర్భాల్లో కుక్కలు వాహనాలకు అడ్డంగా రావడంతో వాహనదారులు కిందపడిపోయి గాయాలపాలైన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చికెన్ దుకాణాలు, మాంసం విక్రయ కేంద్రాలు, హోటళ్లు, వ్యర్థాలు పేరుకుపోయే ప్రాంతాలు, మార్కెట్ పరిసరాలు, నివాస కాలనీల్లో వీధి కుక్కల సంచారం ఎక్కువగా కనిపిస్తోందని ప్రజలు చెబుతున్నారు. ఆహారం కోసం గుంపులుగా తిరుగుతున్న కుక్కలు

మిగతా 2లో



## సారపాకలో మట్టి వినాయక

# విగ్రహాల పంపిణీ

- పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే వినియోగించాలి
- ఐటీసీ యూనిట్ హెడ్ శైలేంద్ర కుమార్ సింగ్

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఐటీసీ యూనిట్ హెడ్ శైలేంద్ర కుమార్ సింగ్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ భద్ర ఆధ్వర్యంలో సారపాక సెంటర్‌లో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని శైలేంద్ర కుమార్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలతో వినాయకుడిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించాలని, అనంతరం పర్యావరణానికి హాని కలగకుండా నిమజ్జనం చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు, కార్యదర్శి డేవిడ్ ఆలివర్తో పాటు పలువురు పాల్గొన్నారు.





## గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

- ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి
- ప్రజలందరికి వినాయకచవితి శుభాకాంక్షలు
- మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**సూర్యాపేట (జనంసాక్షి):**



విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజలందరికి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యతతో పాటు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఇకనుండైనా విఘ్నాలన్నీ తొలగి తెలంగాణ సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఏక దంతుడి దీవెనలతో ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేలా గణపతి నవరాత్రోత్సవాలు జరుపు కోవాలని విజ్ఞప్తి చేశారు. వాడవాడలా తొమ్మిది రోజుల పాటు వేడుకలు నిర్వహించుకునేందుకు ఏర్పాటు చేసిన మండపాలవద్ద తగుజాగ్రత్తలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.



## జనం సాక్షి వార్తకు  స్పందించిన విద్యుత్ అధికారులు

### కరెంట్ స్తంభాన్ని అల్లుకున్న చెట్ల తొలగింపు హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**మాడుగులపల్లి సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**

మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన విద్యుత్ స్తంభానికి చెట్లు, తీగలు విపరీతంగా అల్లుకుపోవడంతో పొంచి ఉన్న ప్రమాదంపై జనం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించారు వార్త ప్రచురితమైన కొద్ది గంటల్లోనే విద్యుత్ శాఖ సిబ్బంది రంగంలోకి దిగి, స్తంభాన్ని వైర్లను కప్పేసిన చెట్ల కొమ్మలను, పొదలను పూర్తిగా తొలగించి శుభ్రం చేశారు ప్రమాదకర పరిస్థితిని పత్రిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారమయ్యేలా చేసిన జనం సాక్షి దినపత్రిక ప్రతినిధికి  యాజమాన్యానికి మాడుగులపల్లి గ్రామస్తులు, వాహనదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



అధికారుల నిర్లక్ష్యం కరెంట్ స్తంభాన్ని అల్లుకున్న చెట్లు

తహసీల్దార్ ఆఫీస్ దారిలో పొంచి ఉన్న ప్రమాదం

మాడుగులపల్లి సెప్టెంబర్ 12( జనం సాక్షి):

మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిపై విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది హైవే పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని చెట్లు, తీగలు విపరీతంగా అల్లుకుపోవడంతో అసలు కరెంటు వైర్లు ఎక్కడున్నాయో కూడా కనిపించని దుస్థితి నెలకొంది ప్రతిరోజూ ఈ మార్గంలో అధికారులు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు వైర్లు చెట్లలో కలిసిపోవడంతో గాలివానకు షార్ట్ సర్క్యూట్ జరిగి పెద్ద ప్రమాదం జరిగే అవకాశముందని స్థానికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, స్తంభాన్ని అల్లుకున్న చెట్లను తొలగించి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

జనంసాక్షి

13 Sep 2026 - Page 5
https://epaper.janamsakshi.org/clip/547659

# మట్టి వినాయకుడే మేలైన మార్గం!

**20 ఏళ్లుగా వైద్య సేవలు.. పర్యావరణ పరిరక్షణ కోసం స్వయంగా మట్టి గణనాథుడి తయారీ అబ్బుగూడెంలో ఆర్ఎంపీ డాక్టర్ వడ్డుబోయిన చెన్నారావు వినూత్న ప్రయత్నం**

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి): వినాయక చవితి పండుగను హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా, కులమత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గణనాథుడిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. గ్రామాలు, పట్టణాల్లో వినాయక చవితి కమిటీల ఆధ్వర్యంలో చందాలు, దాతల సహకారంతో భారీగా ఖర్చు చేసి వేడుకలు నిర్వహిస్తుంటారు. అయితే అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ వడ్డుబోయిన చెన్నారావు ఇందుకు భిన్నంగా పర్యావరణ హితమైన వినాయకుడిని తయారు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. గత 20 ఏళ్లుగా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆయన.. ఈసారి తన స్వహస్తాలతో మట్టితో వినాయకుడి విగ్రహాన్ని తయారు చేశారు.

**పర్యావరణ పరిరక్షణే లక్ష్యం**

వినాయక విగ్రహాల తయారీలో ఉపయోగించే వివిధ రకాల రంగులు, రసాయనాల వల్ల పర్యావరణానికి హాని కలిగే అవకాశం ఉందని గుర్తించిన చెన్నారావు.. వాటికి ప్రత్యామ్నాయంగా సహజసిద్ధమైన మట్టితో గణనాథుడిని తయారు చేసినట్లు తెలిపారు. పర్యావరణాన్ని కాపాడటంతో పాటు సంప్రదాయ పద్ధతిలో వినాయక చవితిని జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేసినట్లు పేర్కొన్నారు. ఆయన తయారు చేసిన మట్టి వినాయకుడిని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆసక్తిగా తరలివస్తున్నారు. విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ పండుగ వాతావరణాన్ని



నెలకొల్పుతున్నారు. సోమవారం మట్టి వినాయకుడిని మండపంలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు డాక్టర్ చెన్నారావు తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ పండుగను జరుపుకోవాలనే సందేశాన్ని అందిస్తున్న ఈ మట్టి వినాయకుడి తయారీపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శంకరాచారి మృతికి ఉప సర్పంచ్‌ల ఫోరం సంతాపం..

**- పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు**
**- వీడియో కాల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ పరామర్శ**

బూర్గంపహాడ్ సెప్టెంబరు 13 (జనంసాక్షి) టేకులపల్లి మండల ఉప సర్పంచ్ వసంతలక్ష్మి భర్త శంకరాచారి మృతి పట్ల ఉప సర్పంచ్‌ల ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం శంకరాచారి కుటుంబాన్ని పరామర్శించి, ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్‌తో వీడియో కాల్‌లో కుటుంబ సభ్యులను మాట్లాడించారు. శంకరాచారి మృతికి సానుభూతి తెలిపిన బొట్ల కార్తీక్.. బాధిత కుటుంబానికి ఉప సర్పంచ్‌ల ఫోరం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శంకరాచారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల ఫోరం అధ్యక్షుడు బి.మోహన్‌రావు, మండల ఉపాధ్యక్షుడు తోటమళ్ల వెంకటరమణ, ఉప సర్పంచ్‌లు రాధాకృష్ణ మోతె, బేబీ తాళ్లగొమ్మూరు, జయశ్రీ అంజనాపురం, గుండాల ఉప



సర్పంచ్ తాటి రమేష్, టేకులపల్లి మండల ఉప సర్పంచ్‌లు, జిల్లా బీసీ సంఘం కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, విద్యార్థి నాయకుడు గోపి తదితరులు పాల్గొన్నారు.



## ఆపన్నులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

జనంసాక్షి సెప్టెంబర్ (13)ఆత్మకూరు (ఎం) యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కందడి అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, నాయకులు జన్నాయికోడె నగేష్, ముద్దసాని సిద్దులు, కల్వకుంట్ల ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోధుల త్యాగాల బాటలో నడవాలి



సెప్టెంబర్ (13)ఆత్మకూర్(ఎం) జనం సాక్షి తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాల స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు అన్నారు. 78వ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా చాకలి ఐలమ్మ, ధర్మ భిక్షం, గుర్రం యాదగిరిరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, జెల్ది రాములు, జక్కు దయాకర్‌రెడ్డి, గుర్రం రాజమణి, అల్లంశెట్టి వెంకటేష్, సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా రవీందర్ నాయక్



మేళ్లచెరువు జనం సాక్షి జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలలో 20ఏండ్లుగా జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా సేవలందించిన మండల కేంద్రంలోని హేమ్లాతండాకు చెందిన ధరావత్ రవీందర్ నాయక్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. జిల్లా కేంద్రంలో జరిగిన ప్రైవేట్ ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లలమర్రి కళింగం శాలువాతో సత్కరించి మెమొంటో, ప్రశంసా పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు రవీందర్ నాయక్ ను అభినందించారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుల మనోభావాలను గౌరవించాలి

**- పార్టీ లో, నామినేటెడ్ పదవుల్లో సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వాలి.. - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు..**

భద్రాచలం సెప్టెంబర్ 13 (జనంసాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అవుతున్నాయని, వాటి ద్వారా గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి మార్గం సుగమమవుతోందని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు అన్నారు. అయితే పార్టీ అధికారంలో లేని సమయంలోనూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి, పార్టీ మనుగడ కోసం పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత పార్టీ అధిష్టానంపై ఉందని పేర్కొన్నారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఉన్న సర్దార్ జలగం వెంగళరావు కాంగ్రెస్ పార్టీ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పరిమి శ్రీనివాసరావు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీని అంటిపెట్టుకుని పనిచేసిన నాయకులు, కార్యకర్తల సేవలను విస్మరించరాదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సీనియర్ల కృషి, త్యాగాల ఫలితంగానే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. సీనియర్ నాయకులు అడబాల వెంకటేశ్వర్లు, తమ్మల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండాను మోస్తూ, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేస్తూ పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమన్నారు. వారి సేవలు, త్యాగాలను గుర్తించి తగిన గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కొమ్మనపల్లి ఆదినారాయణ మాట్లాడుతూ పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, ఇతర కీలక బాధ్యతల భర్తీలో దీర్ఘకాలంగా పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులకు ముందుగా అవకాశం కల్పించాలని కోరారు. ఆ తర్వాత పార్టీలో నూతనంగా చేరిన వారికి వారి అర్హత, సామర్థ్యాన్ని బట్టి అవకాశాలు ఇవ్వాలని



అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల విషయంలో పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పరిమి శ్రీనివాసరావు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారి మనోభావాలు దెబ్బతినే విధంగా నిర్ణయాలు తీసుకోవడం పార్టీ భవిష్యత్తుకు ఏమాత్రం మంచిది కాదన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలను విస్మరిస్తే క్షేత్రస్థాయిలో పార్టీపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారంలో లేని సమయంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ పార్టీ కోసం పనిచేసిన వారి కష్టాన్ని గుర్తించడం పార్టీ నాయకత్వం బాధ్యత అన్నారు. నిన్నటి వరకు పార్టీ కోసం పోరాడిన కార్యకర్తలు నేడు తమకు గుర్తింపు లేదనే భావనకు గురికాకుండా అధిష్టానం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కష్టకాలంలో పార్టీ కోసం నిలబడిన నాయకులు, కార్యకర్తలు తలదించుకునే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని అన్నారు. సీనియర్ నాయకుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధిష్టానం వెంటనే ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి అవకాశాలు కల్పించడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, అయితే పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేసిన సీనియర్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నామని స్పష్టం చేశారు. ఇటీవల కొంతమంది నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ భవిష్యత్తుకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిణామాలు పార్టీని నమ్ముకుని ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర మనోవేదనకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి సీనియర్ నాయకుడు, కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు కల్పించేలా పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వాసిరెడ్డి సాంబశివరావు, తరుణ్ మిత్ర, కొలపూడి వరుణ్, కాపుల శ్రీను, వార్డు సభ్యులు సుబ్బారావు, సున్నం భూలక్ష్మి, సున్నం ఈశ్వరి, జగ్గా కుమారి, మహిళా నాయకురాలు పండాల సరిత, కాంగ్రెస్ నాయకులు శీలం రామ్మోహన్ రెడ్డి, బసవరాజు, గానుగ రమణ, ఐఎన్ టీయూసీ శ్రీనివాస్, సింగ్, మాధవరావు, గర్నేపల్లి అశోక్ తో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాచలంలో వీధి కుక్కల బెడద

కొన్ని సందర్భాల్లో ప్రజలపైకి రావడంతో భయానక వాతావరణం నెలకొంటోందని అంటున్నారు. పాఠశాల పరిసరాల్లో కూడా వీధి కుక్కలు సంచరిస్తుండటం తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. ఇకనైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**- తక్షణ చర్యలు తీసుకోవాలి.**
**- బీఆర్ ఎస్ నాయకుడు ఇమంది నాగేశ్వరరావు.**

ఇటీవల కాలంలో పలు ప్రాంతాల్లో కుక్కల దాడులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో భద్రాచలంలో కూడా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి. కుక్కల బెడద మరింత పెరిగి ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడకముందే అధికారులు స్పందించాలి.

# సి ఎస్ ఐ, సెంట్ మేరీస్ దేవాలయంలో ఘనంగా స్త్రీల మైత్రి పండుగ

## సమాజంలో స్త్రీల పాత్ర ప్రధానమైనది -స్త్రీలను గౌరవించి ప్రోత్సహించిన యేసు: ఇవాంజెలిస్ట్ శృతి

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**

మండలం లోని పిండిప్రోలు గ్రామంలో ఆదివారం సి ఎస్ ఐ, సెంట్ మేరీస్ దేవాలయంలో స్త్రీల మైత్రి పండుగ ఘనంగా నిర్వహించారు. బీరోలు పాస్టేట్ చైర్మన్ బీమా పాల్ పాస్టర్ వరస అర్జున్ ఆధ్వర్యంలో స్త్రీల మైత్రి పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ ప్రార్ధన కూడిక కార్యక్రమానికి వాఖ్యాపదేశకులుగా స్త్రీల మైత్రి యువాంజలిస్ట్ శృతి హాజరయ్యారు ఈ సందర్భంగా శృతి ప్రసంగిస్తూ సమాజంలో స్త్రీ పాత్ర ప్రధానమైనది స్త్రీలను ఏసుక్రీస్తు గౌరవించి ప్రోత్సహించాడని, మంచి కుటుంబాన్ని సమాజాన్ని నిర్మించాలంటే క్రీస్తు బోధలు ఎంతో ఉపయోగకరమని కుటుంబాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంలో స్త్రీ పాత్ర కీలకమని, సమాజ సేవలో కూడా క్రీస్తును అనుసరించిన మదర్ తెరిసా వంటి స్త్రీలు సమాజానికే ఎంతో సేవ చేశారని మన కుటుంబంతోపాటు సమాజ సేవలో కూడా మహిళల కీలకమని మదర్ తెరిసా వంటి స్త్రీలు ఎంతోమంది క్రీస్తు బోధలను నమ్మి క్రీస్తు ప్రేమను ప్రపంచానికి చాటి చెప్పారని, యవ్వన స్త్రీలు, మహిళలు పరిశుద్ధంగా జీవించాలని పరిశుద్ధమైన కుటుంబాలను, సమాజాన్ని నిర్మించాలని క్రీస్తు బోధలు తెలియజేస్తున్నాయని, క్రైస్తవులకు పరిశుద్ధత ప్రాముఖ్యమైనదని, ప్రశుద్ధమైన జీవితం కలిగి ప్రతి స్త్రీ తమ కుటుంబాలకు దివిటీలుగా మారాలని, క్రైస్తవ్యం మతం కాదని, మంచిని నేర్పించే మార్గం మాత్రమే అని అందరూ ఆ మార్గంలో నడిచి మంచి కుటుంబ సమాజ నిర్మాణానికి పునాదులు కావాలని బోధించారు. ఈ పండుగకు ముఖ్య అతిథులు స్త్రీల మైత్రి సెక్రటరీ తాటి పూల బాయి స్త్రీల మైత్రి ట్రెజరర్ ఎం ఎఫ్సీబా కుమారి స్త్రీల మైత్రి ప్రెసిడెంట్ బి వసుంధర అమ్మగారు పిండిప్రోలు సేల మైత్రి మెంబర్ గోపోజీ లుదియా తెట్టెలపాడు స్త్రీల మైత్రి మెంబర్ బి ప్రత్యూష పిండిప్రోలు పంతులమ్మ గారు వి మేరీ కుమారి పాస్టేట్ ట్రెజరర్ జాన్ నగేష్ , పాస్టర్ సెక్రెటరీ పప్పుల డానియల్ సంఘ సభ్యులు గోపోజి సామ్యూల్ పప్పుల మాణిక్యరావు గోపోజి చిరంజీవి కామల్ల విజయ రావు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా క్రేజీ కిడ్స్ విజయోత్సవ కార్యక్రమం

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 13( జనంసాక్షి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఎక్స్ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన టైకా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్లో అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులను అభినందిస్తూ "క్రేజీ కిడ్స్ సక్సెస్ మీట్" కార్యక్రమాన్ని ఘనంగా ఆదివారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అదనపు కమాండెంట్ పి. కోటేశ్వరరావు హాజరై కరాటే పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎక్స్ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ కోనే సూరిబాబు మాట్లాడుతూ, తమ అకాడమీ విద్యార్థులు టైకా కరాటే టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. విద్యార్థుల విజయానికి నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరాటే క్రీడ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ధైర్యం, ఆరోగ్యకరమైన జీవన విధానం పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో టైకా కరాటే టోర్నమెంట్ విజేతలు, వారి తల్లిదండ్రులు, ఎక్స్ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సభ్యులు, కరాటే శిక్షకులు తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సర్పంచ్‌లకు నిధులపై వెసులుబాటు..

# కాంగ్రెస్ నేతల పాలాభిషేకం

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని గ్రామ అవసరాలకే వినియోగించుకునేలా పంచాయతీరాజ్ చట్టంలో సవరణకు అసెంబ్లీ ఆమోదం తెలపడంతో బూర్గంపహాడ్ మడల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 70(3)కు చేసిన సవరణతో గ్రామ పంచాయతీలకు వచ్చే సొంత ఆదాయాన్ని ఇకపై ప్రభుత్వ ఖజానాలో జమ చేయాల్సిన అవసరం లేకుండా, బ్యాంకు లేదా పోస్టాఫీసు ఖాతాల్లో ఉంచుకుని స్థానిక అవసరాలకు వినియోగించుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ నిర్ణయం సర్పంచ్‌లకు ఆర్థిక వ్యవహారాల్లో మరింత వెసులుబాటు కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్లు, రహదారులు వంటి మౌలిక వసతులపై స్థానికంగా వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఈ వెసులుబాటు ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కీలక అడుగుగా అభివర్ణిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు సారపాక మేజర్ పంచాయతీ సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు, పోడెం సురేంద్ర, బాదం వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, మండల సర్పంచులు, కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, కైపు శ్రీనివాస్ రెడ్డి, వారాల వేణు, వీరారెడ్డి, భజన ప్రసాద్, చెప్పా రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# బచ్చోడులో విద్యుత్ కోతలపై రైతుల ఆందోళన

- సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా
- పంటలకు కీలక సమయంలో కరెంట్ కోతలతో రైతుల ఆవేదన!
- గతంలో 24 గంటల ఉచిత విద్యుత్.. ఇప్పుడు కోతలేంటని బీఆర్ఎస్ నేతల ధ్వజం

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 13( జనంసాక్షి)**

విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో రైతులు ఆదివారం పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. దమ్మాయిగూడెం?కాకరవాయి ప్రధాన రహదారి లోని బచ్చోడు సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బచ్చోడు, బచ్చోడు తండా, రాజారం, జూపెడ, పైనంపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసే సబ్‌స్టేషన్ వద్ద రైతులు తమ నిరసన వ్యక్తం చేశారు.

**24 గంటల విద్యుత్ ఎక్కడ?**

**కరెంట్ లేక.. పంటలకు ముప్పు**

వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. రోజురోజుకూ విద్యుత్ కోతలు పెరుగుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని గుర్తుచేస్తూ.. ఇప్పుడు పంటలకు అత్యవసరమైన సమయంలో కరెంట్ కోతలు విధించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రస్తుతం వరి నాట్లు పూర్తయి పంటలు ఎదుగుతున్న దశలో ఉన్నాయని రైతులు తెలిపారు. ఈ సమయంలో పొలాలకు క్రమం తప్పకుండా నీరు అందాల్సి ఉండగా, విద్యుత్ కోతల కారణంగా బోర్లు, మోటార్లు సకాలంలో పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని వాపోయారు. ఇప్పటికే సాగు కోసం అప్పులు చేసి పెట్టుబడులు పెట్టామని, పంటలకు అవసరమైన సమయంలో విద్యుత్ అందకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను ప్రభుత్వం వెంటనే గుర్తించి విద్యుత్ కోతలను నివారించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. రైతు సంక్షేమం గురించి మాట్లాడే ప్రభుత్వం.. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ కోతలు విధించడం సరికాదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

**కోతలు ఆపకపోతే ఉద్యమం ఉధృతం**

బచ్చోడు సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం, విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. విద్యుత్ కోతలను తక్షణమే నివారించకపోతే రైతులతో కలిసి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, గ్రామశాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, జక్కుల యాదగిరి, సీనియర్ నాయ కులు కొండలు, స్టాలిన్ రెడ్డి, రమణారావు, మట్టె ఉపేందర్, రాజు, సామ వెంకటరెడ్డి, భిక్షంరెడ్డి, సురేందర్ రెడ్డి, బాణాల బసవారెడ్డి, ఐలయ్య, నాగరాజు, నాగిరెడ్డి, బుచ్చాలు, రవి, శ్రీకాంత్, లింగరాజు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**సూర్యాపేట(జనంసాక్షి):** పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తమ శక్తి మేర కృషి చేస్తున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని 2వ వార్డు కోమటికుంటలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కొత్త బోరు మోటార్‌ను ఆయన జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాదితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటికుంటలో ఇప్పటికే మూడు బోర్లు ఉన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో వాటి నుంచి తక్కువ స్థాయిలో నీరు వస్తుండటంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నాలుగో బోరును ఏర్పాటు చేసి, నేడు బోరు మోటార్‌ను ప్రారంభించినట్లు చెప్పారు.కొత్త బోరు ద్వారా వచ్చే నీటిని 60 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకుకు అనుసంధానం చేసి, ప్రజలకు నిత్యం తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలనీలో ఇప్పటికే ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఉన్నాయని, మరో 700 మీటర్ల పైప్‌లైన్ ఏర్పాటు చేస్తే మరింత మంది ప్రజలకు నీటిని అందించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఆ దిశగా కూడా అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.మంచినీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, స్ట్రీట్‌లైట్లు ప్రజల ప్రాథమిక అవసరాలని, వాటిని సకాలంలో అందించేందుకు ప్రణాళి కాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తన్వీర్ హుస్సేన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, బానోత్ సైదులు, ఆత్మకూర్(ఎస్) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు రామచంద్రా రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, శ్రీదండు మైసమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకన్న, జమండ్ల సత్యనారాయణ రెడ్డి, మొగదాల లక్ష్మణ్ గౌడ్, నాగు నాయక్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

### చీకూరి లీలావతి



**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దామని విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు వినాయక చవితిని పురస్కరించుకొని అందరూ మట్టి గణపతులనే ప్రతిష్ఠించి పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. రసాయనాలతో తయారైన విగ్రహాల నిమజ్జనం వల్ల చెరువులు, నదులు కలుషితమై జలచరాలకు, ప్రకృతికి హాని కలుగుతుందన్నారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందుకు మట్టి గణపతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి వనరులను కాపాడాలన్నారు. ఆ విఘ్నేశ్వరుని అనుగ్రహం అందరి పై ఉండాలన్నారు.

## ఎస్ఐఆర్ నోటీసుల జారీ విచారణ ప్రక్రియ వేగవంతం చేయాలి

### సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియన్ మావి ఐఏఎస్



కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి): నోటీసుల విచారణ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రతి కేసుకు సంబంధించిన ధ్రువపత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటిస్తూ ముందుకెళ్లాలని ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి ఖచ్చితంగా మార్గదర్శకాలను పాటిస్తూ పారదర్శకంగా విచారణ నిర్వహించాలని దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియన్ మావి ఐఏఎస్ సూచించారు. ఆదివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ, వాటి పంపిణీ, విచారణ ప్రక్రియపై ఒక్కో బూత్ వారీగా ఆమె సమీక్షించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎన్నికల సంఘం గడువు పొడిగించిన నేపథ్యంలో ఈ వెసులుబాటును వినియోగించుకుని నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రతిరోజూ బీఎల్ఓలు, సూపర్వైజర్ల పనితీరును పర్యవేక్షించాలని ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంత్‌కు సూచించారు. పెండింగ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మిగిలిన నోటీసులు పంపిణీని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వేరే ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు ఉంటే అలాంటి వారు ఫారం – 8 సమర్పించేలా చూడాలన్నారు. చివరి నిమిషంలో హడావుడి పడకుండా గడువు కంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేసేలా కృషి చేయాలని సబ్ కలెక్టర్ సూచించారు. వారివెంట ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంత్, సిసి హరీష్ రెడ్డి, మండల రెవిన్యూ ఆఫీసర్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సంగీత, సర్పంచ్ అదిరాల సుమలత రమేష్ కుమార్, ఉపసర్పంచ్ బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, బిఎల్ఓస్ వర్కాల సత్యనారాయణ, బొడ్డుపల్లి కళమ్మ, వార్డు సభ్యులు షేక్ జహంగీర్, విఆర్ఏ షేక్ లాల్ మొహమ్మద్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

### మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



సూర్యాపేట(జనంసాక్షి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందస్తు చర్యలు తీసుకుంటేనే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్‌ను అందించగలమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు పంపిణీ చేసి మాట్లాడారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పండుగను జరుపుకోవాలని సూచించారు. పీఓపీ విగ్రహాలు, వాటికి ఉపయోగించే రసాయన రంగుల కారణంగా నీరు కలుషితం కావడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.ఈ నేపథ్యంలో పర్యావరణహిత మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రతి వార్డుకు రెండు చొప్పున ఐదు అడుగుల మట్టి విగ్రహాలతో పాటు కాలుష్య నియంత్రణ మండలి అందించిన చిన్న మట్టి విగ్రహాలను కలిపి మొత్తం 1000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.వినాయక మండపాల వద్ద పర్యావరణ పరిరక్షణతో పాటు పారిశుద్ధ్య నిర్వహణకు మండపాల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.మండపాల పరిసరాల్లో చెత్తను రోడ్లపై వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని, చెత్తను తరలించేందుకు వచ్చే మున్సిపల్ ట్రాక్టర్ సిబ్బందికి అందజేయాలని అన్నారు. ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ డీఈ ప్రణయ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు జ్యోతి శ్రీవిద్య కరుణాకర్, పోలగాని మాధవి కృష్ణ, రాపర్తి భవాని శ్రీనివాస్, గుణగంటి హేమ సతీష్, నాగుల వాసు,కొణతం రాజేష్ రెడ్డి, బత్తుల మంగమ్మ వెంకన్న, పిట్టల భవాని రమేష్ నాయుడు,గండూరి రమేష్ పిడమర్తి కీర్తి లవన్, ఇందుశ్రీ, అనిల్, ఎలుగూరి ఇందిరా, మున్సిపల్ సిబ్బంది ఎండి.గౌసుద్దిన్, ఎస్ఎస్ఆర్.ప్రసాద్, యాదగిరి, అజిముద్దిన్, కృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడిగా ఆడెపు సతీష్

### మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో హక్కుల సాధనకు ఉద్యమిస్తాం.. ఆడెపు సతీష్



**పి.ఏ.పల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) మండల అధ్యక్షుడిగా ఆడెపు సతీష్‌ను నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి హక్కుల సాధనకు, సామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా మాదిగ సమాజాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆడెపు సతీష్ పేర్కొన్నారు. మాదిగల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు,ఎస్సీ వర్గీకరణతో పాటు సమాజ అభ్యున్నతికి సంబంధించిన అంశాలపై ప్రజలను చైతన్యపరుస్తామని తెలిపారు. మండలంలోని మాదిగ యువత,మహిళలు, విద్యార్థులు,ప్రజలను సంఘటితం చేసి సమాజ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తానని ఆడెపు సతీష్ తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

○గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించాలి

○జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** జర్నలిస్టులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుల కోలా నాగేశ్వరరావు కోరారు. ఆదివారం పట్టణంలోని వర్తక సంఘంలో వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలోని జర్నలిస్టులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి. ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలి. జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాల కేటాయించాలి. హుజూర్ నగర్ పట్టణంలో గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించాలన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల్లో 50% విద్యా రాయితీ కల్పించాలన్నారు. కార్పొరేట్ వైద్యశాలల్లో హెల్త్ కార్డులు సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ఐజేయు యూనియన్ ప్రతినిధులు శ్రీనివాస చారి, రాంప్రసాదు జానీ, కీత రామనాథం, కోమరాజు అంజయ్య, రావుల రాజు, ఇందిరాల రామకృష్ణ, దేవరం వెంకటరెడ్డి, 143 యూనియన్ ప్రతినిధులు దుగ్గి ఉషశ్రీ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు దొంతగాని రాజారమేష్, పండ్ల నాగరాజు గౌడ్, త్రిపురం రమేష్ రెడ్డి, కామల్ల క్రాంతి, డి. శ్రీనివాసు, లింగం మధు, నక్కా నరేష్, వెంకటేష్, నరేష్, రమేష్, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరి స్ఫూర్తితో రాజ్యాంగం ప్రజాస్వామ్య పరిరక్షణకై ఉద్యమించాలి

## న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబిర్ పూర్కాయస్థ

**సూర్యాపేట (జనంసాక్షి):** సీతారాం ఏచూరి స్ఫూర్తితో రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబిర్ పూర్కాయస్థ పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలో సీపీఎం పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సందర్భంగా భారత ప్రజాస్వామ్యం సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికల ప్రక్రియకు మాత్రమే పరిమితం కాదని, ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, లౌకికవాదం వంటి రాజ్యాంగ విలువలను పరిరక్షించడమే ప్రజాస్వామ్యానికి అసలైన అర్థమని పేర్కొన్నారు.రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సీతారాం ఏచూరి విద్యార్థి ఉద్యమం నుంచి జాతీయ రాజకీయాల వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం పోరాడారని గుర్తుచేశారు.ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడిన ఏచూరి, అనంతరం పార్లమెంటరీ రాజకీయాల్లోనూ ప్రజా సమస్యలు, రాజ్యాంగ విలువలు, లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం బలమైన గొంతుకగా నిలిచారని తెలిపారు.భిన్నాభిప్రాయాలను గౌరవించడం, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం, ప్రజల హక్కుల కోసం నిలబడటం వంటి ప్రజాస్వామ్య విలువలను ఏచూరి తన రాజకీయ జీవితంలో ఆచరించారని అన్నారు.భావప్రకటనా స్వేచ్ఛను, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించేందుకు ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో స్వతంత్ర మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో యువత ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికవాదం, సామాజిక న్యాయం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. దేశ చరిత్రను, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరిగిన పోరాటాలను అధ్యయనం చేసి ప్రజా సమస్యలపై చైతన్యవంతమైన పాత్ర పోషించాలని కోరారు.



సీతారాం ఏచూరి ఆశయాలను, ప్రజాస్వామ్య విలువలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు.అంతకుముందు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సెమినార్ లో ప్రముఖ విశ్లేషకులు కొండూరు వీరయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**చౌటుప్పల్ సెప్టెంబర్ 13(జనంసాక్షి)** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కైరంకొండ అశోక్, సర్పంచ్ తంగెళ్ల వెంకటేష్ లు అన్నారు. మందోళ్ళగూడెం గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇటీవల రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలలో పాల్గొని ప్రథమ బహుమతి సాధించిన గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు మల్లెబోయిన లింగస్వామి కుమార్తె ప్రణీతను నాయకులు ఘనంగా సన్మానించారు. రూ. 25,000 ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటడం ఎంతో గర్వకారణమని తెలిపారు. మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నెట్టు అంజయ్య, నప్పిడి ప్రశాంత్ రెడ్డి, నాయకులు యాట సత్తయ్య, మునగాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్‌గా సాముల రామిరెడ్డి గెలుపు హర్షం వ్యక్తం

**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌గా ఆదివారం గెలుపొందిన హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు



సాముల రామిరెడ్డి విజయం పట్ల హుజూర్‌నగర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట, ఇందిరా సెంటర్ వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, భానోత్ సురేష్ నాయక్, భూక్యా నాగరాజు నాయక్, ఎంఎస్ రాఘవరావు, చక్రాల వెంకటేశ్వర్లు, శంకర్ నాయక్, షమీనా, కీతా వెంకటేశ్వర్లు, జక్కుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- కనీస వేతనం నెలకు రూ.25వేలు ఇవ్వాలి
- ప్రతి ప్రైవేట్ టీచర్ కు ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** రాష్ట్రంలో ప్రైవేట్ టీచర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రాత్రి జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో సంఘ జిల్లా అధ్యక్షులు పిల్లలమర్రి కళింగం ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన ప్రైవేట్ టీచర్స్ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే టీచర్ల కనీస వేతనాన్ని రూ.25వేలకు పైగా ఉండేలా అన్ని ప్రైవేట్ యాజమాన్యలకు ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రతి ప్రైవేట్ టీచర్ కు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యంను యాజమాన్యాలు కల్పించాలన్నారు.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు 12నెలలు జీతాలు చెల్లించేలా




జీవో జారీ చేయాలన్నారు. విధులలో ఉండగా ఆకస్మాతుగా మరణిస్తే 10లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయులను సైతం సన్మానించాలన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ గౌడ్,జోనా ఫౌండేషన్ అధినేత గండూరి ప్రకాష్, లావణ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రవి, మఠంపల్లి మండల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శంకర్ నాయక్,గౌరవ అధ్యక్షులు జానయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, ఉషారాణి, సైదులు, వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, జిల్లా కోశాధికారి నాగరాజు, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యురాలు స్రవంతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాడైనా బుల్లెట్ ట్రైన్ సాధించుకుంటాం

**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేటకుబుల్లెట్ ట్రైన్ సాధించేందుకు ఎన్ని కష్టాలు వచ్చినా తెగించి పోరాడి సాధించుకుంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలలో భాగంగా 31వ రోజు ఆదివారం అఖిలభారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో దీక్షలో పాల్గొన్నారు.వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన బుల్లెట్ ట్రైన్ జాతీయ రహదారి 65కు సమాంతరంగా వెళ్లేందుకు ప్రతిపాదనలు ఉన్నప్పటికీ బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్చే ప్రయత్నాలను విరమించుకోవాలని అన్నారు.బుల్లెట్ ట్రైన్ సాధనకు సూర్యాపేట పట్టణ ప్రజలే కాకుండా జిల్లా ప్రజలు ఐకమత్యంగా ఉద్యమంలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు.ఈ దీక్షలో అఖిల



భారత రైతుకూలీ సంఘం నాయకులు మండాది డేవిడ్ కుమార్, అలుగువెల్లి వెంకట్ రెడ్డి,కునుకుంట్ల సైదులు, మధుసూదన్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, కొండేటి సంజీవరెడ్డి, వీర నాయక్, సోమారపు పిచ్చయ్య, బయ్య వెంకన్న , మహేష్ పాల్గొన్నారు.వీరికి పోలీస్ సంఘం నాయకులు గాలి శ్రీనివాస్, పెండం కృష్ణ, కన్వీనర్ ఆరుట్ల జానకి రెడ్డి, ధర్మార్జున్ , జర్నలిస్టు భూపతి రాములు,చల్లమల్ల నరసింహ, బూర వెంకటేశ్వర్లు, జీడి బిక్షం,మట్టిపల్లి సైదులు, వేల్పుల వెంకన్న, వెలుగు వనిత, ఎలకచర్ల శోభారాణి, వాసుదేవరావు, రవీందర్ నాయక్, నల్లగొండ నాగయ్య తదితరులు సంఘీభావం తెలిపారు.

# ప్రగతి పదములో దోస పహాడ్ యుపిఎస్ పాఠశాల

## పూర్వ విద్యార్థి పాఠశాల అభివృద్ధికి 50 వేల రూపాయల విరాళం

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి ) :** దోస పహాడ్ యుపిఎస్ పాఠశాలను ప్రగతి పథంలో నడిపించడానికి గ్రామ పూర్వ విద్యార్థుల సహాయం వెలకట్టలేనిదని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న అన్నారు. ఆదివారం మండల పరిధిలోని



దోస పహాడ్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన శిరస్సు గోపాల్, భద్రమ్మ పుణ్య దంపతుల కుమారుడు నాగేష్, రేణుక సివిల్ కాంట్రాక్టర్ పాఠశాల పూర్వ విద్యార్థి వారి తండ్రి క్రీ" శేషులు శిరస్సు గోపాల్ జ్ఞాపకార్థం 50 వేల రూపాయల నగదును మామిడి వెంకన్న కు పాఠశాలలో అందించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ పాఠశాలకు టీవీ, సి సి కెమెరా, విద్యార్థులకు క్రీడా దుస్తులు, పాఠశాల ఆవరణలో గల చెట్లకు రంగులు వేయడానికి నాగేష్ రేణుక కుటుంబం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. గ్రామంలోని యువత, ఉద్యోగస్తులు, గ్రామస్తులు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒగ్గు సైదమ్మ భర్త లింగయ్య, ఉప సర్పంచ్ వరి కొప్పుల రాము, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లముల జగన్, మేకల నాగరాజు, కుంచం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి మార్గంలో యువతను నడిపించడమే లక్ష్యం

- ○ నియోజకవర్గ వ్యాప్తంగా 400 వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ
- ○ గత 4 సంవత్సరాలుగా కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు
- ○ బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు : పిల్లుట్ల రఘు

**హుజూర్‌నగర్, సెప్టెంబరు 13 (జనంసాక్షి):** వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాలకు 400 వినాయక విగ్రహాలను బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల రఘు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమాలు వరుసగా 4 సంవత్సరాలుగా సాగుతుందని మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి ఆశీస్సులతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పిల్లుట్ల రఘు తెలిపారు. హుజూర్‌నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు, మఠంపల్లి, హుజూర్‌నగర్ మండలంలో మొత్తం 220 వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. అలాగే శనివారం గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లో మరో 180 విగ్రహాలను అందించామన్నారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా 400 వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ వినాయక చవితి వేడుకలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రతి ఏటా ఉచితంగా విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వినాయక ఉత్సవాల ద్వారా యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచి భక్తి, సన్మార్గం వైపు నడిపించేందుకు అవకాశం ఉంటుందని రఘు పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తూ సమాజంలో స్నేహభావం, ఐక్యత పెంపొందించేలా యువత ముందుకు సాగాలని సూచించారు. వినాయకుడి ఆశీస్సులతో నియోజకవర్గంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండి రైతులు, ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెంది సుఖ:సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక విగ్రహాలతో ర్యాలీగా కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు



బాణసంచాల నడుమ ఊరేగింపు సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ ఉద్యమ నాయకుడు న్యాయవాది నగేష్ రాథోడ్, మఠంపల్లి మాజీ జడ్పీటీసీ జగన్ నాయక్, ములకలపల్లి రాంబాబు, కోలపూడి చంటి, జడ అంజి, కొణతం లచ్చిరెడ్డి, లావుడియా శ్రీను, గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు , వల్లపు నాగరాజు, వీర స్వామి, శ్రీనివాస్ రాజు, లక్క వెంకన్న,నేరేడుచర్ల మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పంగ శ్రీను, కృష్ణవేణి, వీరస్వామి వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆర్యవైశ్య ఆత్మ గౌరవ భవన సముదాయం నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆర్యవైశ్యులు భారీగా తరలివెళ్లారు. వెళ్లిన వారిలో కొండమల్లేపల్లి, పీఏపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఊరె జనార్ధన్, విడియాల రామయ్య, విడియాల బిక్షమయ్య, జిన్నం రాంమూర్తి, దుండిగళ్ళ అశోక్, విడియాల సతీష్ కుమార్ తదితరులున్నారు.

**కొండమల్లేపల్లి, జనంసాక్షి.**



# ఎస్ఐఆర్ నోటీసుల జారీ విచారణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియన్ మావి ఐఏఎస్

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** నోటీసుల విచారణ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రతి కేసుకు సంబంధించిన ధ్రువపత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటిస్తూ ముందుకెళ్లాలని ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి ఖచ్చితంగా మార్గదర్శకాలను పాటిస్తూ పారదర్శకంగా విచారణ నిర్వహించాలని దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియన్ మావి ఐఏఎస్ సూచించారు. ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో ఎస్ఐఆర్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ, వాటి పంపిణీ, విచారణ ప్రక్రియపై ఒక్కో బూత్ వారీగా ఆమె సమీక్షించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎన్నికల సంఘం గడువు పొడిగించిన నేపథ్యంలో ఈ వెసులుబాటును వినియోగించుకుని నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రతిరోజూ బీఎల్ఓలు, సూపర్వైజర్ల పనితీరును పర్యవేక్షించాలని ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంత్ కు సూచించారు. పెండింగ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మిగిలిన నోటీసులు పంపిణీని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వేరే ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు ఉంటే అలాంటి వారు ఫారం - 8 సమర్పించేలా చూడాలన్నారు. చివరి నిమిషంలో హడావుడి పడకుండా గడువు కంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేసేలా కృషి చేయాలని సబ్ కలెక్టర్ సూచించారు. వారివెంట ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంత్, మండల రెవిన్యూ ఆఫీసర్ శ్రీనివాస్, అంగన్వాడీ సూపర్వైజర్లు, బిఎల్ఓస్ తదితరులు ఉన్నారు.



# వినియోగదారుల మన్ననలు పొందేలా సేవలందించాలి

సూర్యాపేట (జనంసాక్షి): వినియోగదారుల మన్ననలు పొందేలా ఉత్తమ సేవలు అందించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎంజీ నగర్ తండా జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన ఏఎన్ఆర్ ఫిల్టర్ కేఫ్‌ను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు కేఫ్ నిర్వాహకులు దేవరకొండ సాయికి శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారుల మన్ననలు పొందుతూ వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్థానికంగా నూతన వ్యాపారాలు ప్రారంభించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, ఆత్మకూర్(ఎస్) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు రామచంద్రారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, సూర్యాపేట హాస్పిటల్ సుజిత్ రెడ్డి, గాయంవారిగూడెం సర్పంచ్ జ్యోతి, రాము నాయక్, ఉప సర్పంచ్ మణెమ్మ, శ్రీను, సీనియర్ నాయకులు కలకోట్ల సంజీవ, వరప్రసాద్, బాబు, రమేష్, అనిల్, సతీష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకన్న, జమండ్ల సత్యనారాయణ రెడ్డి, మొగదాల లక్ష్మణ్ గౌడ్, నాగు నాయక్, మద్దెబోయిన శ్రీనివాస్,జెర్రిపోతుల మధు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదు

## ఎంఐఎంకు భయపడే రాష్ట్ర ప్రభుత్వం ఓట్ల రాజకీయాలు చేస్తోంది

## బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్

**నల్గొండ ప్రతినిధి, సెప్టెంబర్ 13,(జనంసాక్షి):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ చరిత్రను




భావితరాలకు తెలియజేయాలంటే విమోచన దినోత్సవాన్ని అధికారిక కార్యక్రమంగా నిర్వహించడంతోపాటు, ఆ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, తెలంగాణ ప్రాంతానికి మాత్రం 1948 సెప్టెంబర్ 17న నిజమైన విముక్తి లభించిందని పేర్కొన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అధికారికంగా నిర్వహించడంలో ఎందుకు వెనుకంజ వేస్తోందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం వెనుక రాష్ట్ర ప్రభుత్వ ఓట్ల రాజకీయాలే కారణమని మాదగాని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎంకు భయపడి నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. తెలంగాణ చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం మరుగున పడేయడం సరికాదని, నిజాం పాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిన చరిత్రను యువత, భావితరాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేసిన ఆయన, బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతోపాటు, తెలంగాణ విమోచన పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతేపాక లింగస్వామి, ఫకీరు మోహన్ రెడ్డి, పాలకూరి రవి గౌడ్, యానాల కరుణాకర్ రెడ్డి, నవీన్ రెడ్డి, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటు కు రెండు పాడి గేదెలు మృతి

తుంగతుర్తి సెప్టెంబర్ 13 (జనం సాక్షి) పిడుగుపాటుకు రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని యెనెకుంట తండాలో శనివారం రాత్రి చోటుచేసుకుంది తండాకి చెందిన బానోతు సీతారాం పాడి గేదెలను తన వ్యవసాయ బావి వద్ద కట్టేసి ఉంచగా రాత్రి కురిసిన వర్షానికి పిడుగులు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాయి, సుమారు రెండు గేదెలకు రూ1.50 లక్షల విలువ ఉంటుందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు



# వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా విద్యుత్ ఇవ్వాలి

- సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి
- దోమలు పుట్టకుండా కుట్ట కుండా నివారణ చర్యలు చేపట్టాలి
- సిపిఐ ఎంఎల్(ఎంఎల్ )మాస్ లైన్( ప్రజాపంథా) నాయకుడు తిమ్మిడి హనుమంతరావు డిమాండ్



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 13 (జనంసాక్షి ) తిరుమలాయపాలెం మండలం లోని తిప్పారెడ్డిగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపంథా) ఖమ్మం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వ్యవసాయ రంగానికి 24 గంటలు కరెంటు ఇవ్వాలని విద్యుత్ సబ్స్టేషన్ ముందు రైతులతో జరిగిన ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు మాట్లాడుతూ రైతులకు నిరంతరాయంగా కరెంటు సరఫరా చేయాలని గంట గంటకు కోత పెట్టడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పంటలు ఎండిపోతున్నాయని. బావులు.బోర్ల ద్వారా పంటలు పండించడానికి కరెంట్ లేకపోవటం వలన పంటలు ఎండిపోతున్నాయని వారన్నారు .

కరెంటు లేకపోవటం వలన దోమల కాటు వేసి ప్రజలకు మలేరియా, టైఫాయిడ్ , (ఫైలేరియా) బోదకాలు తదితర వ్యాధులు సోకి హాస్పటల్లో చేరుతున్నారని అన్నారు. ప్రైవేట్ హాస్పటల్లో వైద్యం కోసం కిక్కిరిస్తున్నారని వారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కరెంటు కోతలు లేకుండా రైతాంగానికి గృహ అవసరాలకు కోతలేని విద్యుత్ ఇవ్వాలని తిమ్మిడి హనుమంతరావు అన్నారు.

. గ్రామాలలో సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి బ్లీచింగ్ పౌడర్. రోడ్లు శుభ్రత చేయాలని దోమలు పుట్టకుండా కుట్టకుండా ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టాలని తిమ్మిడి హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తిరుమలయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. అఖిలభారత ఐక్య రైతు సంఘం( ఏఐయుకేఎస్) అధ్యక్షుడు మండల వెంకటేశ్వర్లు. పోలే పొంగు ఉప్పలయ్య. గోకనపల్లి వెంకన్న. దొడ్డ వెంకన్న. వార్డ్ మెంబర్ గోకనపల్లి మంగ. తోకల సీతారాములు. పత్తేపురపు దాసు. దొడ్డ రవి. చందావత్ భీమా. భూక్య కళ్యాణ్. బోడ మంజీలాల్. రామ. రంగా. తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహాయం

### శ్రీ వాసవి ట్రస్ట్ దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ సెప్టెంబర్ 13 (జనంసాక్షి): పేద ఆర్యవైశ్యులకు విద్య, వివాహ ఆర్థిక సహాయం అందించడమే ధ్యేయంగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శ్రీ వాసవి ఆర్యవైశ్య విద్య-వివాహ సహాయ ట్రస్ట్ అధ్యక్షులు సి. హెచ్. దేవిప్రసాద్ తెలిపారు. 2012లో ప్రారంభమైన ఈ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు సుమారు 375 మంది విద్యార్థుల విద్యకు, 15 మంది మహిళల వివాహ నిమిత్తం మొత్తం రూ. 20 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా అర్హులైన పేద ఆర్యవైశ్యుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు వెల్లడించారు. ఎంపికైన మండలాలు పాల్వంచ, కొత్తగూడెం, చంద్రుగొండ, ములకలపల్లి, దమ్మపేట, బూర్గంపాడ్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లికి ఈనెల సెప్టెంబర్ 15 నుండి సెప్టెంబర్ 27 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని దానికోసనీ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9848183504, 9493122310, 9848071423, 9440991682 నంబర్ లను ప్రకటించారు.

# మహిళలకు కుట్టు శిక్షణ..

### సర్టిఫికెట్ల పంపిణీ



కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 13,(జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం 42వ డివిజన్‌లో మదర్ థెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ అందించారు. మహిళలు స్వయం ఉపాధి పొందుతూ తమ కాళ్లపై తాము నిలబడేలా ఫౌండేషన్ సంధ్యారెడ్డి కృషి చేశారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసిన మహిళలకు డీసీసీ తోట దేవి ప్రసన్న, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత, 5వ డివిజన్ కార్పొరేటర్ సరిత, యూత్ కాంగ్రెస్ నాయకుడు చీకటి కార్తీక్ తదితరుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమం 42వ డివిజన్ కార్పొరేటర్ దున్నపోతుల మణి, రవి ఆధ్వర్యంలో జరిగింది. శిక్షణను సద్వినియోగం చేసుకున్న మహిళలకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

## గౌడ సంఘం మండల అధ్యక్షులుగా

# పంతంగి సైదులు గౌడ్ నియామకం..



కనగల్లు, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) కనగల్లు మండల గౌడ సంఘం మండల అధ్యక్షులుగా బుడమర్లపల్లి గ్రామానికి చెందిన పంతంగి సైదులు గౌడ్ ని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నగర కంటి కాశయ్య గౌడ్ పుల్లెల శ్రీనివాస్ గౌడ్ నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్గా పోషమల్ల చైతన్య, ప్రధాన కార్యదర్శిగా చనగోని నాగరాజులను ఎంపిక చేశారు. గౌడ సంఘం మండల అధ్యక్షులుగా సైదులు గౌడ్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన జిల్లా మండల గౌడ సంఘం నాయకులకు కుల బాంధవులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గణేష్ మండపాల వద్ద డీజేలు నిషేధం..

# ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

- డీఎస్పీ అరుణ్‌కుమార్

భద్రాచలం సెప్టెంబరు 13 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలంలో ప్రారంభమైన గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని పోలీస్ శాఖ కీలక నిబంధనలు ప్రకటించింది. మండపాల వద్ద కాని, గణనాథుల నిమజ్జన సమయంలోకాని డీజే వాడొద్దని డీఎస్పీ అరుణ్ కుమార్ స్పష్టం చేశారు. డీజేలు పెట్టుకునేందుకు తాము ఎవరికి అనుమతి ఇవ్వడం లేదని, కేవలం గణేష్ మండపాలకు మాత్రమే ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అనుమతి మంజూరు చేస్తున్నామని తెలిపారు. డీజేల వలన ధ్వని కాలుష్యంతో పాటు ఆధ్యాత్మిక వాతావరణం సైతం దెబ్బతింటోందని కావున భక్తమండళ్ల నిర్వాహకులందరూ డీజే బాక్సులను ఏర్పాటు చేయవద్దని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం..

### బచ్చన గొని కిరణ్



కనగల్లు సెప్టెంబర్ 13 (జనంసాక్షి) మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని యూనివర్సల్ లెర్నర్ పౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చనగోని కిరణ్ యాదవ్ అన్నారు. బెల్లి జనార్దన్ యాదవ్ జ్ఞాపకార్థం యూనివర్సల్ లెర్నర్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ప్రజలకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. రసాయనాలతో చేసిన విగ్రహాలకు స్వస్తి పలికి మట్టి విగ్రహాలను పూజించి మన సస్కృతిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేమన. కంబాల శివ లీల పోతులపాటి నాగమణి మంజుల సతీష్ మనీషా తదితరులున్నారు.



## రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా అజ్మీర సురేష్ నాయక్విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : నాగా సీతారాములు

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి): ఎన్ఎస్‌యూఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా వరుసగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన అజ్మీర సురేష్ నాయక్‌ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు ఆదివారం తన స్వగృహంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం అజ్మీర సురేష్ నాయక్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆయనకు మరోసారి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం ఆయనపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. నూతన బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా పనిచేసి ఎన్ఎస్‌యూఐకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన పార్టీ పెద్దలు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకత్వం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను పదవిగా కాకుండా విద్యార్థుల పట్ల తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. జిల్లాలోని విద్యార్థులకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యారంగ అభివృద్ధి, యువతకు మెరుగైన అవకాశాల కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఎన్ఎస్‌యూఐని మరింత బలోపేతం చేసి విద్యార్థులను సంఘటితం చేస్తానని చెప్పారు. అనంతరం నాగా సీతారాములు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావును అజ్మీర సురేష్ నాయక్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అబిద్, కాంగ్రెస్ నాయకులు మండే రవీందర్, యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోతు కోటేష్, చేజావత్ సాయి, ఎన్ఎస్‌యూఐ నాయకులు బానోత్ శ్రీధర్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం నూతన కార్యవర్గం ఎన్నిక

చౌటుప్పల్ సెప్టెంబర్ 13(జనం సాక్షి ) మండల పరిధిలోని మందోళ్లగూడెం గ్రామంలో బీజేవైఎం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కైరంకొండ అశోక్, బూత్ అధ్యక్షులు నెట్టు అంజయ్య, సప్పిడి ప్రశాంత్ రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతన బీజేవైఎం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వల్లూరు లింగస్వామి, ఉపాధ్యక్షుడిగా గుండు సాయి, ప్రధాన కార్యదర్శి యాట రాజేష్, సహాయ కార్యదర్శిగా మల్లెబోయిన శివకుమార్, సలహాదారులుగా యాట నిఖిల్ లు ఎన్నికయ్యారు. వారిని గ్రామ సర్పంచ్ తంగేళ్ల వెంకటేశం,సీనియర్ నాయకులు అభినందించారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాట సత్తయ్య,మునగాల వెంకటరెడ్డి,పగిళ్ల అంజిరెడ్డి, యాట భాను, 4వ వార్డు మెంబర్ కందగట్ల భవానిరామకృష్ణ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కొరకు

# మట్టి గణపతిని పూజించాలి

### హాలియా క్లబ్ అధ్యక్షుడు పో ట్లుమత్తువెంకటేష్

హాలియా జనం సాక్షి సెప్టెంబర్ 13 పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులు ను పూజించాలని హాలియా క్లబ్బు అధ్యక్షుడు పొట్లు ముత్తువెంకటేష్ అన్నారు. ఆదివారం హాలియాలో గరుడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని గణపతివి వి గ్రహాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టర్ రంగులతో కాకుండా మట్టి గణపతించాలని పూజించాలని సూచించారు. ప్లాస్టర్ రంగులు తో నదులు కలుషితం అవుతూ జీవరాసులు కూడా హాని కలిగిస్తాయని అన్నారు.



# నిమజ్జనం చేస్తే నష్టపరిహారం చెల్లించాలి

## ద్వంసలాపూరం పెద్ద చెరువు మత్స్యకారులు



**ఖమ్మం,సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**
చేపల పెంపకం జరుగుతున్న ద్వంసలాపూరం పెద్ద చెరువులో మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించకుండా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయవద్దని కొత్తగూడెం మత్స్యకారుల సోసైటీ సభ్యులు పగడాల మల్లేష్ అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిమజ్జనం వల్ల చేపలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని, తమ జీవనోపాధి దెబ్బతింటుందని చెరువులో చెపల పెంపకానికి ప్రభుత్వాని పన్ను చెల్లిస్తున్నామని చెరుపై ఆదారాపడి సుమారు 80 కుటుంబాల వారు జీవిస్తున్నారని చెరువులో చెపల పెంపకానికి సభ్యులు ఒక్కొక్కరు లక్ష పైన అప్పులు తెచ్చి సుమారు కోటి రూపాయలు ఖర్చు చేసామని, గతంలో ఖమ్మం నగరంలోని కలుషిత నీరు చెరువులోకి రావడంతో టన్నుల కొద్దీ చేపలు చనిపోవడం జరిగిందని, గత మూడు సంవత్సరాలుగా చేపలు పట్టేందుకు వీలులేకుండా మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు చెరువంతా గుర్రపుడెక్కతో నిండిపోయిందని మత్స్యకారులు తలపట్టుకుంటుంటే ఇప్పుడు వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు చెరువులో నిమజ్జనం చేస్తే విగ్రహిల వల్ల చెరువులో నీళ్ళు విషపూరితమై చేపలన్ని మృత్యువాత పడతాయని మత్స్యకారుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాకథం ఏర్పడుతుందని అదేవిధంగా విగ్రహాలలో ఉండే ఇనుప సువ్వలు మత్స్యకారులకు కుచ్చుకొనె ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పంట పోలాలకు మూగజీవాలకు నిమజ్జనం వలన ప్రమాదమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు వాడే గ్రౌండ్ వాటర్ విషపూరితమయ్యే ప్రమాదం లేకపోలేదని అన్నారు. ప్రభుత్వం వినాయక నిమజ్జనం ద్వంసలాపూరం పెద్ద చెరువు కాకుండా వేరే ప్రాంతానికి మార్చాలని డిమాండ్ చేశారు. చేపలు ఉన్న చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాల్సి వస్తే, ముందుగా మత్స్యకారులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం చెల్లించకుండా చెరువులో నిమజ్జనం చేపడితే తాము నిమజ్జనాన్ని అడ్డుకుంటామని ద్వంసలాపూరం మత్స్యకారుల కొత్తగూడెం సోసైటీ సభ్యులు హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ నిమజ్జన ప్రాంతాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. తమ జీవనోపాధికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు పగడాల శ్రీను, కార్యదర్శి పోతురాజు వెంకటేశ్వర్లు, సభ్యులు నాగటి శేషయ్య, మాకనబోయిన నాగేశ్వరరావు, రాంబాబు, చాగంటి శ్రీను, దుగ్యాల వెంకన్న, గొడుగు రాము, నాగటి వెంకన్న, పగడాల వెంకటేశ్వర్లు, లింగనబోయిన బాబు, నాగటి హనుమంతరావు, సలెంద్ర గోపి, మాకనబోయిన పార్వతి, దంతాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## త్యాగధనుల పోరాటం చిరస్మరణీయం

### సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు

### ఎం.వెంకటాయా పాలెం గ్రామంలో ఘనంగా తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవం

**ఖమ్మం రూరల్,సెప్టెంబర్ 13(జనంసాక్షి):**
నైజాం నవాబ్ నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, ప్రాణాలను సైతం త్యాగం చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయమని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు.
ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని ఎం వెంకటాయా పాలెం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతాంగ సాయుధ పోరాట యోధుడు గంగవరపు శ్రీనివాసరావు విగ్రహానికి సిపిఐ జిల్లా పార్టీ, ఖమ్మం రూరల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే అలాగే గంగవరపు విజయ్‌కుమార్‌కు కూడా పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ప్రజలను చైతన్యపరిచి, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం అలుపెరగని పోరాటాలు సాగించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు సిద్ధినేని కర్ణ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర బాబు, మెడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, పాసంగుల చందర్రావు, పగిళ్ల వీరభద్రం, ఎడ్లపల్లి శంకరయ్య, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు ఏలూరి భాస్కర్, మెట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ కుటుంబాలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### - ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్‌కలెక్టర్ మృనాల్ శ్రేష్ట





**భద్రాచలం సెప్టెంబరు 13 (జనంసాక్షి)**
– ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ గిరిజన కుటుంబాలతో పాటు గిరిజన గ్రామాల్లో పనిచేస్తున్న అధికారులు, రెవెన్యూ, గిరిజన ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, భద్రాచలం సబ్‌కలెక్టర్ మృనాల్ శ్రేష్ట వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం వారు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. వినాయక చవితిని కులమతాలకు, తారతమ్యాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో, నియమనిష్ఠలతో కుటుంబ సమేతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తొమ్మిది రోజులపాటు గణనాథుడిని వివిధ రకాల అలంకరణలతో భక్తిశ్రద్ధలతో పూజిస్తూ పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని సూచించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సౌభాగ్యం వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు.

### అత్తాపూర్ ఇస్కాన్ ఆలయంలో వైభవంగా ప్రారంభమైన

## ‘కోటి భగవద్గీత మహా యజ్ఞం’



**కల్లూరు సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** అత్తాపూర్ ఇస్కాన్ రాధా కృష్ణ మందిరంలో జై హనుమాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ‘కోటి భగవద్గీత మహా యజ్ఞం’ కార్యక్రమం వైభవంగా ప్రారంభమైనట్లు కల్లూరు పట్టణానికి చెందిన జై హనుమాన్ సేవా ట్రస్ట్ నిర్వాహకులు చెవుల నరేష్ ఆదివారం తెలిపారు. ముంబై ఇస్కాన్ పీఠాధిపతుల ఆశీస్సులు అందుకున్న అనంతరం మందిరంలో ప్రత్యేక పూజలు భగవద్గీత గ్రంథాల ఉచిత పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ద్వాపరయుగంలో కురుక్షేత్ర సంగ్రామంలో శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడికి బోధించిన భగవద్గీత సకల మానవాళికి సన్మార్గం చూపే దివ్య మార్గదర్శకమని తెలిపారు. సృష్టి, స్థితి, లయలతో పాటు భగవంతుని అవతార విశేషాలను అవగాహన చేసుకోవడానికి గీత ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. భగవద్గీత 18వ అధ్యాయంలో 68,69 శ్లోకాలు చెప్పినట్లుగా, గీతా జ్ఞానాన్ని ప్రచారం చేసేవారు పంపిణీ చేసేవారు శ్రీకృష్ణుడికి అత్యంత ప్రియమైన భక్తులవుతారని గుర్తుచేశారు. అన్న, వస్త్ర దానాల కంటే మనిషి అజ్ఞానాన్ని తొలగించే జ్ఞానదానమే అత్యంత శ్రేష్ఠమైనదని ఆయన స్పష్టం చేశారు. గీతా ప్రచారంలో పాల్గొనడం వల్ల పాపాలు తొలగి మోక్షం ప్రాప్తిస్తుందని, వ్యక్తుల్లో నైతిక మార్పు వచ్చి సమాజంలో ధర్మం రక్షించబడుతుందని తెలిపారు. ‘కోటి భగవద్గీత’ ఉచిత పంపిణీ యజ్ఞంలో పుస్తకాలు పంచడం ద్వారా లేదా ఆర్థికంగా సహకరించడం ద్వారా అశ్వమేధ యాగాలు, కోటి గోదానాల కంటే విశేషమైన పుణ్యఫలం లభిస్తుందని పేర్కొంటూ భక్తులందరూ ఈ మహత్తర కార్యంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



## భక్తులకు"ఎకో ఫ్రెండ్లీ" గణపతి విగ్రహాలను అందించిన రవిచంద్ర

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**
వినాయక చతుర్థి సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ "ఎకో ఫ్రెండ్లీ"విగ్రహాలను అందజేశారు.ఎంపీ రవిచంద్ర పర్యావరణ పరిరక్షణను ఆకాంక్షిస్తూ గణనాథుని మట్టి విగ్రహాలను ప్రత్యేకంగా తయారు చేయించి పూజకు అవసరమైన వస్తువులతో పాటు ఖమ్మం, కొత్తగూడెంలలో భక్తులకు ఉచితంగా పంచిపెట్టారు.విగ్రహంతో పాటుగా విఘ్నేశ్వరుడిని పూజించే సందర్భంగా అవసరమయ్యే పత్రి, జంధ్యం,వస్త్రం,పసుపు, కుంకుమ, చక్కెర, నెయ్యి,కొబ్బరికుడుక, పోక చెక్కలు,అగ్గి పెట్టె,అగర్ బత్తీలు,హారతి కర్పూరం,కంకణాలు, అక్షింతలు తదితర వస్తువులను అట్టపెట్టెలో భద్రపర్చి భక్తులకు అందజేశారు. అట్టపెట్టెలపై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు,ఎంపీ వద్దిరాజు ఫోటోలను ముద్రించడం జరిగింది.ఈవిధంగా ప్రత్యేకంగా చేయించిన విగ్రహాలను పూజా సామాగ్రితో పాటు ఖమ్మం బురహాన్ పురంలోని ఎంపీ రవిచంద్ర క్యాంప్ కార్యాలయంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ పలువురు భక్తులకు అందజేశారు.అలాగే, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ,త్రీ టౌన్ సీఐ కరుణాకర్ తదితర పోలీస్ సిబ్బందికి మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, బీఆర్ఎస్ నాయకుడు భీమా శ్రీధర్,గాజుల రాజం బస్తీలో మాజీ కౌన్సిలర్ బండారు రుక్మేందర్,పలుచోట్ల భక్తులకు బీఆర్ఎస్ నాయకులు విగ్రహాలను పంపిణీ చేశారు.

## జూన్‌తులకు తీరని లోటు.. కంచర్ల కనకారెడ్డి మృతి

### కుటుంబ సభ్యులను పరామర్శించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిజిఆర్



**గుర్రంపోడు: సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం జూన్‌తుల గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు, సీనియర్ సిటిజన్ కంచర్ల కనకారెడ్డి మృతి చెందారు. ఆయన మృతి గ్రామ ప్రజలను, రాజకీయ వర్గాలను తీవ్రగ్భ్రాంతికి గురిచేసింది. కనకారెడ్డి మృతి విషయం తెలుసుకున్న వెంటనే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి (పిజిఆర్) యువ నాయకులు మునుకుంట్ల రాజేష్‌రెడ్డి జూన్ తుల గ్రామానికి చేరుకున్నారు. మృతుడి నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు పరామర్శ.. అండగా ఉంటామని భరోసా ఈ సందర్భంగా కనకారెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులను నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కనకారెడ్డి అంత్యక్రియల్లో గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. కంచర్ల కనకారెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి.

## ఖమ్మం సభను విజయవంతం చేయండి: ఏఐకేఎంఎస్



**చంద్రుగొండ, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**
అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న ఖమ్మంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను రైతులు, రైతు కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర నాయకులు ఎస్కే ఉమర్ పిలుపునిచ్చారు. ఆదివారం వరికోటి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర, కనీస మద్దతు ధర, విద్యుత్, విత్తన చట్టాలు, ఉపాధి హామీ పథకం తదితర సమస్యలపై సభలో చర్చించనున్నట్లు తెలిపారు. ఖమ్మం పట్టణంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో జరిగే జాతీయ మహాసభలకు ఉమ్మడి ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల రైతాంగం, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వరికోటి వెంకట్రావు, ధరావత్ బాలు, ధన్యానాయక్, బద్రు, కిషన్, వస్త్రం సామ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



### అనాథలకు అండగా

# లక్ష రూపాయల విరాళం

## 44వ పుట్టినరోజున సేవా కార్యక్రమం చేపట్టిన రామారావు

ఖమ్మం, సెప్టెంబర్ 13, (జనంసాక్షి) :

ఖమ్మం నగరానికి చెందిన రెవెన్యూ శాఖలో జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేసి పదవీ విరమణ చేసిన తవిడిశెట్టి రామారావు తన ఎనభై నాలుగో పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం నగరంలోని అన్నం సేవా ఫౌండేషన్ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతున్న 210 మంది అనాథలు, దిక్కులేని దివ్యాంగులకు అండగా నిలిచారు. అన్నం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథలు, దిక్కులేని దివ్యాంగులకు అందిస్తున్న సేవలతో పాటు, దిక్కులేని అనాథ శవాలకు ఎన్నో సంవత్సరాలుగా అంత్యక్రియలు నిర్వహిస్తున్న సేవలను గుర్తించిన రామారావు, వారి ఆకలి, ఆరోగ్యం, ఇతర అవసరాల కోసం లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. ఈ మేరకు రామారావు తన సతీమణి విజయలక్ష్మితో కలిసి ఆదివారం అన్నం సేవా ఫౌండేషన్‌కు వచ్చి లక్ష రూపాయల చెక్కును ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ సమాజంలో దిక్కులేని దివ్యాంగులకు సహాయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా తన వంతు కర్తవ్యంగా ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. అన్నం సేవా ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. అనంతరం అన్నం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామారావు, విజయలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు.

# వర్షానికి గిరిజన వృద్ధురాలి ఇల్లు నేలమట్టం

## ప్రభుత్వం ఆదుకోవాలని నరసమ్మ వేడుకోలు

### ఆదివాసి గిరిజన వృద్ధురాలు గుగ్గల నరసమ్మ



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని ఇప్పనపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు గోగ్గల నరసమ్మ(70) సంవత్సరాలు ఇల్లు రాత్రి గాలి వానలు తో వచ్చిన వర్షాల కారణంగా రేకుల ఇల్లు అర్ధాంతరంగా కూలిపోయింది. ఈ సందర్భంగా వివరాల్లోకి వెళితే వృద్ధురాలు గొగ్గల నర్సమ్మ మాట్లాడుతూ నేను ఇంట్లో లేని సమయంలో ఇల్లు కూలిపోయిందని నా జీవనాధారం ఇందులోనే అని ఉన్న ఇల్లు కూలిపోయిందని ఏడ్చుకుంటూ మొరపెట్టుకో సాగింది నాకు ఇద్దరు కుమారులు ఉన్నారని ఒక కుమారుడు పెళ్లి చేసుకుని వేరే ఉంటున్నాడని తెలిపారు ఇంకో కొడుకు జీవన ఉపాధి కొరకై సిటీలో పనిచేస్తున్నాడని నాకు వచ్చే పింఛన్ డబ్బులతో జీవనం సాగిస్తున్నానని అన్నారు ప్రభుత్వం. మండలాధికారులు నాకు ఇల్లు ఇప్పించి నన్ను ఆదుకోవాలని తెలిపారు.



## బూర్గంపాడులో విషజ్వరాలపై అప్రమత్తత అవసరం

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 13 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా తదితర విషజ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో అధికారులు అన్ని గ్రామాలు, వార్డుల్లో వెంటనే వైద్య శిబిరాలు నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు కోరారు. సారపాకలో జరిగిన సీపీఎం శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల ఉద్ధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్షలు చేయించుకుని వైద్యులను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో ఎస్. శ్రీనివాసు, సీహెచ్. రమణయ్య, బోళ్ల ధర్మ, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మట్టివినాయకులనే పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం

**కల్లూరు సెప్టెంబర్ 13(జనం సాక్షి)**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి విగ్రహాలను పూజిద్దాం అంటూ మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ ద్విచక్ర వాహనంపై తాను స్వయంగా తయారు చేసినగణపతిమట్టి విగ్రహాన్ని చేతపట్టుకుని ప్రజలకు అవగాహన కలుస్తూ వీధుల్లో ఆదివారంప్రచారం చేపట్టారు. ప్రస్తుతం వినాయకచవితి కి ప్రజలందరూ ఎక్కువుగా ప్లాస్టర్ అఫ్ పారిస్ వినాయక విగ్రహాలను పూజించడానికి ఆకర్షతులవుతున్న పరిస్తుతులను గమనించి ప్రజలను చైతన్య పరచి "మట్టి విగ్రహాలను "మాత్రమే పూజించేలా అవగాహన కల్పించాలనే సంకల్పంతో బైక్ పై తిరుగుతూ భక్తులకు అవగాహన కల్పిస్తున్నట్లు సుధాకర్ తెలిపారు. ప్లాస్టర్ అఫ్ పారిస్ విగ్రహాలను పూజించి నీటిలో వేయడం వల్ల అవి త్వరగా నీటిలో కరగవు, నీరు కలుషితం అవుతాయి. వాటిలో ఆర్సినిక్, సీసం వంటి అత్యంత విషపురితమైన రసాయణాలు ఉంటాయన్నారు. దీంతో జలాచరాలు చనిపోయి వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. వాటికి వాడే రంగులలోకూడా విష పదార్ధాలు ఉంటాయి. మట్టివినాయక విగ్రహాలు వెంటనే నీటిలో కరిగి పోయి ఎటువంటి కాలుష్యం ఉండదు. కాబట్టి "మట్టి వినాయక విగ్రహాలును "మాత్రమే ఈ వినాయక చవితికి పూజించుకొని పర్యావరణాన్ని కాపాడు కోవాలని కోరారు.



# న్యూజెర్సీలో డా. ప్రదీప్ కూరపాటికి ఘన సన్మానం

## వైద్య, సామాజిక సేవలను గుర్తించిన నాపా.. 13వ జాతీయ కన్వెన్షన్‌లో సత్కారం

**ఖమ్మం , సెప్టెంబర్ 12, (జనంసాక్షి) :**

వైద్య రంగంలో సేవలందిస్తూ, మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్న డా. ప్రదీప్ కూరపాటికి అమెరికాలోని న్యూజెర్సీలో ఘన సన్మానం లభించింది. న్యూజెర్సీలో సెప్టెంబర్ 12న నిర్వహించిన 13వ జాతీయ నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్ (నాపా) కన్వెన్షన్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, విశిష్ట అతిథుల సమక్షంలో నిర్వాహకులు డా. ప్రదీప్ కూరపాటిని ఘనంగా సత్కరించారు.




**సేవలను గుర్తించి..**

వైద్య వృత్తిలో భాగంగా ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు సమాజం పట్ల బాధ్యతతో పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో డా. ప్రదీప్ కూరపాటి భాగస్వామ్యం అవుతున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. వైద్య సేవలతో పాటు సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తూ సమాజానికి తనవంతు సేవ అందిస్తున్న ఆయనను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

**ఘనంగా జాతీయ కన్వెన్షన్**

నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాతీయ కన్వెన్షన్‌కు అమెరికాలోని వివిధ ప్రాంతాల నుంచి పద్మశాలి సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు. సామాజిక, సాంస్కృతిక, సేవా రంగాలకు సంబంధించిన పలు అంశాలపై కార్యక్రమంలో చర్చలు, సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ సమాజ సేవకు తోడ్పడుతున్న పలువురిని నిర్వాహకులు సన్మానించారు. అందులో భాగంగా డా. ప్రదీప్ కుమార్ కూరపాటి ని సన్మానించడం పట్ల ఆయనను అభినందించేందుకు పలువురు ప్రముఖులు ముందుకొచ్చారు. వైద్య రంగంలో అందిస్తున్న సేవలతో పాటు సామాజిక కార్యక్రమాల్లో ఆయన చేస్తున్న కృషికి ఈ గుర్తింపు దక్కడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.






## మట్టి వినాయకులను పంపిణీ చేసిన సురేష్ గౌడ్

బీబీనగర్ (జనంసాక్షి):

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరుతూ టైగర్ చారిటబుల్ ట్రస్ట్, సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు పండుగలు, హిందూ సాంప్రదాయాల్లో వినాయక చవితికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ఏ శుభకార్యమైనా ముందుగా వినాయకుడిని పూజించడం మన సంప్రదాయమని అన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శబ్ద కాలుష్యం, రసాయన కాలుష్యం లేకుండా, నీటి కాలుష్యానికి కారణం కాకుండా మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పవిత్రంగా పూజలు నిర్వహించాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో నిరంతరం ముందుంటూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్న పంజాల సురేష్ గౌడ్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు టంటం రఘు, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల శ్రీకాంత్, టైగర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పంజాల సదానంద గౌడ్, నాయకులు పంజాల లాలయ్య, మంగ లింగేష్, నెల్లుట్ల సుధాకర్, రాళ్లబండి వెంకటేష్, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.